గణేశ్‌నగర్‌లో పాదయాత్ర

మియాపూర్, ఫిబ్రవరి 28 : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గణేశ్‌నగర్‌లో కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో శిథిలావస్థకు చేరిన ప్రహరీ సమస్యను కాలనీ వాసులు కార్పొరేటర్‌కు విన్నవించారు. అనంతరం కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో సోమేశ్వర్ రావు నర్సింగ్, మోజెస్, కనకయ్య, మహేందర్, జాని, కృష్ణ పాల్గొన్నారు.

చెరువును సుందరంగా తీర్చిదిద్దుకుందాం..

మియాపూర్, ఫిబ్రవరి 28 : మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువును కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఎంట మాలజీ విభాగం అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గుర్రపు డెక్క తొలగింపు పనులను పర్యవేక్షించారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ దోమల నివారణకు అత్యంత పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ గణేశ్, ఉమకిషన్, విజయ్, సుప్రజ, మల్లేశ్, శివ, పాండు, నరేశ్, ఉపేందర్, సయ్యద్ యూసుఫ్, హైమద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

దర్జీల అభివృద్ధికి నా వంతు సహాయమందిస్తా..

ఎమ్మెల్యే గాంధీ

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్, ఫిబ్రవరి 28: ఆధునిక యుగంలో కుట్టు మిషన్ లేని జీవితాన్ని ఊహించుకోలేమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ పార్క్‌లో చందానగర్ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఎలియాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా టైలర్స్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ విచ్చేసి చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేశ్‌తో కలిసి హాజరయ్యారు. ట్రైనింగ్ సెంటర్ పెట్టుకున్నట్లయితే 50 గజాల స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అన్వర్ షరీఫ్, జగ్గర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మానవాళి మనుగడకు ఉపయోగపడేలా సైన్స్.. ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, ఫిబ్రవరి 28 : మానవాళి మనుగడకు ఉపయోగపడేలా నానాటికీ శాస్త్ర సాంకేతికత పురోగమించాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. విద్యార్థులు చిన్న నాటి నుంచే ఈ తరహా అభ్యాసాన్ని చేయాలన్నారు. సైన్స్ డే పురస్కరించుకుని వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను ఎమ్మెల్యే గాంధీ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గంగాధార్, కాశీనాథ్, చంద్రమోహన్, విద్యాసాగర్, యశ్వంత్, సంపత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● ఆల్విన్ ఆలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేజ్ 1 లో ఆంజనేయ దేవాలయ ప్రాంగణంలో రాజస్తాన్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బుధవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గంగాధర్, కాశీనాథ్, చంద్రమోహన్, విద్యాసాగర్, సంపత్, యశ్వంత్, గిరిధారి లాల్, మనోహర్ లాల్, రాంప్రసాద్, రామచంద్ర, రాజేందర్, రాంనివాస్ పాల్గొన్నారు.

విజయగణపతి ఆలయ

నిర్మాణానికి శంకుస్థాపన

నూతన ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఆలయ ట్రస్టీ సభ్యులు

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి28:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి న్యూ వివేకానందనగర్‌లో నూతనంగా నిర్మించతలపెట్టిన విజయ గణపతి దేవాలయ నిర్మాణ శంకుస్థాపన పనులను స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్టీ దాస్‌గౌడ్, ట్రెజరర్ బిఆర్.విశాల్, బుచ్చిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సత్తయ్య గౌడ్, అనిల్‌కుమార్, రమణారెడ్డి, పార్టీ శ్రేణులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that our client KOTHAMASU SAMBASIVA RAO S/o. Kothamasu veeranjaneyulu, has lost her original sale deed, which was executed on 27th July, 1979 by Kakarala Ramandh Choudary S/o. Suryanarayana, and represented by his GPA Holder K.S. Murthy S/o. Ramaiah At Registration Hyderabad west Taluq, Rana Reddy Dist, vide Sale Deed No. 1602/1979, while travelling from her residence at Moti Nagar Post Office Circle on 16-02-2024 Rahamath Nagar Circle.
The schedule of property is Plot No.29/3, in Survey No. 19, H.No.13-1-68/3, Admeasuring 255 Sq. Yards, Situated at Bobbuguda Village, Moosapet Panchayat Sub-Regd-Balanagar, R.R.Dist., And Bounded By East: Plot No.30/2 and 31/2, West: 20 Feet Road, North: 30 Feet Road, South: Plot No. 28/3.
If anybody find the said document can approach us and hand over the said document to us and that the said property is about to registration, if anyone having any valid right, title, claim or interest of whatsoever nature in respect of the said property may submit all their claims/objections in writing to the undersigned along with relevant proof of documents substantiating claim or objections within Ten (10) days of publication of this notice and in default, our client shall deem that the said property is free from all encumbrances and proceed with the sale transaction, any claim made thereafter shall be deemed to have been waived and our client shall not be held responsible.
Sd/- SK. JAFFAR ALI, Advocate
SYEDA LAYEEQ UNISA.
T.S. High Court Advocate.
Res: Plot No.146, H.No.13-1-107/1,1 to 12 Shop No:2, Bhanu Kiran Apts, Moti Nagar, Hyderabad-18, T.S., India
Cell: 9848329792, 984900526

సంత్ శ్రీ సేవాలాల్ బోధనలు స్ఫూర్తిదాయకం

సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, ఎం.టి.నాయక్ తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 28 : హింస పాపమని.. మత్తు ధూమపానం శాపమని.. సమాజిక అసమానతలను రూపుమాపేందుకు సంత్ శ్రీ సేవాలాల్ చేసిన బోధనలు యావత్ ప్రజానికానికి స్ఫూర్తిదాయకమని జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం జేఎన్‌టీయూ వర్సిటీలోని క్లాస్‌రూమ్ కాంప్లెక్స్ సెమినర్ హాల్‌లో సంత్ శ్రీ సేవాలాల్ 285వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, ఎం.టి.నాయక్, రామ్‌జీ నాయక్, సైదా నాయక్, బాలు నాయక్, బలరామ్ నాయక్ లు పాల్గొని సంత్ శ్రీ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుగుణాబాయి, లింగ్యా నాయక్, రవి తదితరులున్నారు.

రెండు నెలల్లో నాలా పనులు పూర్తి కావాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 28 : వర్షాకాలం ముంపు సమస్యలను పరిష్కరించే దిశగా నాలా అభివృద్ధి పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, జలమండలి, జీహెచ్ఎంసీ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మైసమ్మ, కాముని చెరువు అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని.. ఈ చెరువులకు సంబంధించిన నాలాలను వచ్చే వర్షాకాలంలోగా పూర్తి చేయాలన్నారు. లేకుంటే ఆయా నాలాల పరివాహక ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. అల్లాపూర్ డివిజన్‌లోని సబ్దర్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్‌లకు చెందిన నాలాలను అభివృద్ధి చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఏదైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకరావాలన్నారు. అలాగే రానున్న వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు తలత్తెకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబీహాబేగం, కూకట్‌పల్లి తాసీల్దార్ స్వామి, జీహెచ్ఎంసీ డీఈ ఆనంద్, ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

పురాతన దేవాలయం నిర్మాణ పనులు అడ్డుకోవద్దు

కూకట్‌పల్లి ప్రశాంతినగర్‌లో దయార్‌గూడ వాసులు పునర్నిర్మిస్తున్న చిత్తారమ్మ దేవాలయం పనులకు ఐడీఏల్ సంస్థ అభ్యంతరం చెప్పడం తగదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం దేవాలయ నిర్మాణ పనులను అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. పురాతన దేవాలయ అభివృద్ధి పనులు అడ్డుకుని ప్రజల మనోభావాలను దెబ్బ తీయొద్దని సూచించారు. అమ్మవారి ఆలయ నిర్మాణ పనులకు అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సంఘం నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొంపల్లిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశాం..

బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్

- సమష్టికృషితో ప్రజా సమస్యల పరిష్కారం
- కొంపల్లి చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్
- వార్షిక బడ్జెట్ రూ.23.14 కోట్లు ఆమోదం

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి28: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు ప్రజా అవసరాల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ అన్నారు. బుధవారం 2023-24 సంవత్సరం వార్షిక బడ్జెట్ సమావేశం కమిషనర్ శ్రీహరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రూ.23.14 కోట్ల అంచనా ఆదాయంతో రూ.20.76 కోట్ల అంచనా వ్యయంతో రూ.2 కోట్ల 37 లక్షల మిగులు బడ్జెట్‌ను చైర్మన్ సన్నశ్రీశైలం యాదవ్ ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొంపల్లి మున్సిపాలిటీని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ల సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేసేలా కావాల్సిన బడ్జెట్ కోసం కౌన్సిల్ సభ్యుల సమష్టి సహకారంతో ముందుకెళ్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రత్నావత్ గంగయ్యనాయక్, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ మెంబర్లు, జూనియర్ అకౌంటెంట్ ఎల్.ప్రణతి, జూనియర్ అసిస్టెంట్ డి.రంజిత్‌కుమార్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

దుండిగల్ ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో వైజ్ఞానిక ప్రదర్శనను పరిశీలిస్తున్న చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి

శ్రీ చైతన్య పాఠశాలలో ప్రదర్శనలను తిలకిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

సైన్స్‌ఫెయిర్‌తో విద్యార్థుల మేధస్సుకు పదును

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో..

నమూనాలతో పంచశీల పాఠశాల విద్యార్థులు

కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలిస్తున్న ప్రధానోపాధ్యాయుడు గురాచారి

ఉచిత వైద్యశిబిరం అభినందనీయం

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 28: పేదలకు ఉపయోగపడేలా వైద్యసేవలు అందించడం అభినందనీయమని కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ గిరినగర్‌లో బుధవారం మల్లారెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. 350 మందికి వైద్యులు పరీక్షలు జరిపి అవసరమైనవారికి మందులు అందజేశారు.

సమస్యల పరిష్కారంలో ముందుండాలి

అల్లాపూర్,ఫిబ్రవరి28: స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి అధికారులు, ప్రజా ప్రతినిధులకు తెలియపర్చాల్సిన బాధ్యత సంక్షేమ సంఘాల పై ఉందని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం అన్నారు. గణేశ్‌నగర్ సంక్షేమ సంఘానికి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలుపొందిన రాజశేఖర్‌రెడ్డి బుధవారం కార్పొరేటర్ సబీహాబేగంను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో రామ్ రెడ్డి, శ్రీధర్, యోగిరాజు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

మియాపూర్, ఫిబ్రవరి 28:హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులోని గ్రీన్ కోర్టు అపార్టుమెంట్ వద్ద నెలకొన్న డ్రైనేజీ సమస్యను జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి, మహదేవ్, పోతుల రాజేందర్, చంద్రం, గంగాధర్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that our clients' Sri Singarapu Rajesh Kumar, Sri Singarapu Vijaya Kumar and Sri Singarapu Ajay, have entered into Agreement of Sale to purchase the below mentioned schedule of property from its owners Sri V. Gnanakar Reddy.

SCHEDULE OF PROPERTY

All that the Part and Parcel of Plot No.233 (Type-C) of Land admeasuring to an extent of 200 Sq. Yds in Sy.No.200, situated at Kondapur Village, Serilingampally Mandal, Ranga Reddy District, Telangana State and bounded as follows: **North:** 33 Feet Wide Road, **South:** Plot No.34, **East:** 30 Feet Wide Road, **West:** Plot No.252. If any person/s, institutions, Bank or any other financial institutions or agencies have got any right/title, interest or objection, claim, dispute for the above intended sale transaction, he/she/they may contact the undersigned with the documentary proof substantiating their objections/claims/details of dispute/s within Five (5) days from the date of this publication, failing which, my client will proceed to complete the sale transaction with the above owner as if there are no third party claims/objections/disputes in respect of the Schedule Property and thereafter no claims/objections/disputes will be entertained.

Sd/- M/s. VSK AND Co.,
Advocates
5B, 5th Floor, Surya Cyber Space, Opp: Image Hospital Road, Ground Floor, Madhapur, Metro Pillar No. C1762, Hyderabad-500081

చట్టసభల్లో బీసీలకు తగిన వాటా దక్కాల్సిందే

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 28: చట్టసభల్లో తమకు రావాల్సిన వాటాకోసం పోరాడతామని పలువురు బీసీ నేతలు అన్నారు. జగద్గిరిగుట్టలో బుధవారం సమావేశమై బీసీ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్ధేశ్వర్ ఆధ్వర్యంలో జరిగే పాదయాత్రకు మద్దతు పలకాలని కోరారు. బీజేపీ మతోన్మాద విధానాలతో బీసీలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. కులగణన జరిగితేనే తగినవాటా దక్కుతుందని తెలిపారు. ఈసందర్భంగా పాదయాత్ర కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ, బీసీప్రతినిధులు ఐలయ్య, వరమ్మ, ప్రవీణ్‌గౌడ్, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

శాంటా మారియా స్కూల్‌కు అరుదైన గౌరవం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28: శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్‌కు అరుదైన గౌరవం లభించింది. ఇటీవల గోవాలో జరిగిన కార్యక్రమంలో కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రెస్, అసెస్‌మెంట్స్ స్కూల్స్ కాంక్లేవ్ సౌత్ ఆసియా 2024 అవార్డును పాఠశాలకు అందజేశారు. ఈ అవార్డును ప్రిన్సిపాల్ రుచిరా ఘోష్, శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ సీఈవో మహేందర్ రెడ్డి స్వీకరించారు.

ఇంటర్ మొదటి పరీక్ష..

విద్యార్థులకు ఇక్కట్లు

ట్రాఫిక్ అంతరాయంతో ఇన్‌టైంలో సెంటర్లకు చేరుకోని విద్యార్థులు

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి28: ఇంటర్మీడియట్ మొదటి పరీక్షలు బుధవారం నుంచి మొదలయ్యాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వ్యాప్తంగా 20,445 మంది విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఉన్నారు. వీరి కోసం బాచుపల్లి, నిజాంపేట్, కుత్బుల్లాపూర్ మండలాల వారీగా మొత్తం 39 పరీక్ష సెంటర్లు ఏర్పాటు చేశారు. మొదటి రోజు వివిధ కారణాల వలన 420 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. వీరిలో అధిక మంది ట్రాఫిక్ కారణంగా పరీక్ష సమయానికి సెంటర్‌కు చేరుకోలేకనే హాజరుకాలేకపోయినట్లు సమాచారం.

కొండాపూర్‌లోని కృష్ణవేణి పాఠశాలలో.. ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు

నేషనల్ సైన్స్‌డే సందర్భంగా బుధవారం కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో రంగోళి, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పలు ప్రయోగ నమూనాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

– కూకట్‌పల్లి/కుత్బుల్లాపూర్/శేరిలింగంపల్లి, జోన్ బృందం

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT : CHEVELLA RANGA REDDY DISTRICT

O.S.No. 669 OF 2023

BETWEEN:
B.Laxminarsimha ...Plaintiff
AND
A.Narayana Swamy ...Defendant

To,
A.Narayana Swamy, S/o. Kanaka Rao, Aged about 63 Years, Occ: Pvt. Employee, R/o.H.No.B-42/630, Asbestsos Hills Colony, Jagadgirigutta, Kukatpally, Hyderabad.

Please take notice that the Plaintiff has filed the suit for Declaration of title in respect of the suit schedule property of the open plot bearing No.202, admg. 300 Sq. yards or 250.80 Sq. meters in Sy.No.25, 26 & 27, situated at Goutami Nagar, Phase-II, Maharajpet village, Shankerpally Mandal, Ranga Reddy Dist., T.S., Wherein you are the sole Defendant and the matter is posted to **01-04-2024** for your appearance. Therefore make it convenient to attend before the Hon'ble court on the said date at 10-30 A.M either in person or through advocate or else the matter will be heard in your absence.

// By Order of the Hon'ble Court //
Sd/- G. MAHESH KUMAR
ADVOCATE
Shankerpally, Ranga Reddy Dist.
Cell: 9866416816

ఘనంగా టైలర్స్ దినోత్సవం

కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో టైలరింగ్ ఆధ్యుడు విలియమ్ హ్యూమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.కె.మహబూబ్, ఏడుకొండలు, వెంకటేశ్, ప్రకాశ్, రాము తదితరులున్నారు. – కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 28

మణికంఠ నాయీబ్రాహ్మణ సేవా సంఘం కమిటీ ఎన్నిక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మణికంఠ నాయీబ్రహ్మణ సేవా సంఘం ఎన్నికలు బుధవారం జరిగాయి. అధ్యక్షుడిగా గడిల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా వి.ఎస్.ఆర్. వెంకటేశ్‌లను ఎన్నుకున్నారు. – కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి28

మెరుగైన సౌకర్యాల కల్పనే ధ్యేయం

17వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి28: ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనే ధ్యేయంగా అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తున్నామని దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు భొరంపేట్‌లో పెద్దచెరువు కట్ట మైసమ్మ ఆలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు రూ.24 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు, శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణ పనులకు కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పీసరి బాలమనికృష్ణారెడ్డిలతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, పల్పనూరి దర్శన్‌రెడ్డి, ధర్మారెడ్డి, పి.విష్ణువర్ధన్‌రెడ్డి, సత్తిరెడ్డి, నాయకులు మన్నె బాల్‌రాజు, ఆకుల యాదయ్య, గోనె మల్లారెడ్డి, సాయిక్రిష్ణ, శ్రీకాంత్, చింటు పాల్గొన్నారు.